


PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 04 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 01 జనవరి 2026


## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల**



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు

మిగతా2లో...



## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

**రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో**

**న్యూఢిల్లీ: 31(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్.

మిగతా2లో...

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు

మిగతా2లో...

# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

**● ఏపీ ప్రతిపాదనలను అడ్డుకుంటాం ● కేంద్రంపై ఒత్తిడితో పాటు న్యాయ పోరాటం చేస్తాం: నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యూనల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు. తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహ రించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి

మిగతా2లో...



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం

మిగతా2లో...

## కొండాపూర్‌లో పరిశ్రమలు సిద్ధం : శ్రీధర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):**

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పారులో సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలు పరిశ్రమలు.. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధ వారం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు.

# జనవరి 6 వరకు అసెంబ్లీ

**• నేడు కృష్ణా, గోదావరిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

**• 2న ఉపాధి హామీపై సభలో లఘు చర్చ**



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ సమావేశాలు జనవరి 6 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు తెలుస్తోంది. ఈ అంశంపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో స్పష్టత రాలేదు. బీఏసీ సమావేశం అనంతరం బిజినెస్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేస్తారు. అందుకు భిన్నంగా ఈసారి ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు. దాంతో ఎన్ని రోజులు నిర్వహిస్తారనే అంశంపై సర్కార్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ కానుంది. అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం జనవరి 6 లేదా 7 వరకు సమావేశాలు నడపనున్నట్టు తెలుస్తోంది. జనవరి 2న ఉపాది హామీపై సభలో లఘు చర్చ జరగనుంది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ స్కీం వల్ల తెలంగాణ ఏటా రూ.1,200 కోట్లు నష్టపోనుంది. అలాగే కార్మికుల పనిదినాలు, వేతనాలు, ఇతర అంశాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వీబీ జీ రామ్ జీ స్కీంను రద్దు చేసి పాత చట్టానే కొనసాగించాలని

మిగతా2లో...

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

**- వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక**



**నెల్లూరు, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు

మిగతా2లో...

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

**- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన**



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన

మిగతా2లో...

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

**మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి**



2లో

# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు. వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు.

# జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

● డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# నగరంలో మొదలైన తనిఖీలు

● డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి



**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెలి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

# అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

● అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

**హన్మకొండ,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు ద్వీపా లు ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో మంచుదుప్పటి

**శ్రీనగర్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు : పొన్నం

**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 1నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒకరూ పాల్గొనాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమైన తెలంగాణ రవాణాశాఖ జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **తెలంగాణ టూరిజం పాలసీతో సమగ్రాభివృద్ధి : జూపల్లి** తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా సమగ్రాభివృద్ధి సాధించిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 2025లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిని, 2026లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి బుధవారం ఆయన వెల్లడించారు. టూరిజం శాఖ పాలసీలో భాగంగా 2025-30ని అమల్లోకి తెచ్చామని తెలిపారు.



# ప్రళయ్ పరీక్షలు సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగివుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేధించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. -యాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

# జనవరి 6 వరకు అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా అసెబ్లీలో తీర్మానం చేయనున్నట్టు సమాచారం. ఈ అంశంపై బీజేపీ మినహా అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెల్పే అవకాశం ఉంది. జనవరి 4న ఆదివారం కావడంతో సభ జరిగే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో 3న గోదావరి, 5న కృష్ణా జలాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నీటి వాటాల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న క్రమంలో ఏర్పాటు చేసిన శాసనసభా సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పాలమూరు-రంగారెడ్డి, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులపై క్యూసెక్కులు, టీఎంసీలు, అంకెలు, సంఖ్యలతో రెండు పార్టీలు అసెంబ్లీ వేదికగా నీళ్ల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

# కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి.. మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

**హైదరాబాద్,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్-2లో షట్టర్లను అమ్మేందుకు కిరాయిదారుల కుట్రలు

**వక్ఫ్ బోర్డు అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి: సామాజిక కార్యకర్త అన్నేమల్ల సురేశ్ డిమాండ్**



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని తెలంగాణ చౌక్ లో ఉన్న అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్-2లోని కొందరు కిరాయిదారులు రింగ్ గా మారి, వక్ఫ్ బోర్డు షట్టర్లను 30 నుంచి 40 లక్షలకు, ఇతరులతో బేరం కుదుర్చుకొని విక్రయించేందుకు సన్నద్ధమై కుట్రలు చేస్తున్నారని, వక్ఫ్ అధికారులు, జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి తక్షణమే విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త అన్నేమల్ల సురేష్ ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్ కు సంబంధించి వక్ఫ్ బోర్డుకు కిరాయిదారులు సుమారు సుమారు ఏడు లక్షల రూపాయలు బాకీ ఉన్నారని, అయినప్పటికీ కొందరు కిరాయిదారులు రింగ్ అయి వక్ఫ్ బోర్డు షట్టర్లను ఏకంగా ఇతరులకు అమ్మివేసేందుకు పూనుకున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు షట్టర్లలో ప్రస్తుతం ఉన్నవారు కిరాయిదారులు మాత్రమే కానీ, యజమానులు కారన్న విషయం గుర్తు ఎరుగలన్నారు. వక్ఫ్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి షట్లర్లను అమ్మే ఎందుకో ఫోటోలు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ కి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.



# మడికొండ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత





**హన్మకొండ, డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత మడికొండ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ లలో భాగంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పి. కిషన్ మరియు ఏ సి పి కాజీపేట్ పి. ప్రశాంత్ రెడ్డి డీసీపీకి గౌరవ సూచకంగా పూల మొక్కను అందించి ఆహ్వానించిన పిదప స్థానిక పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించడం జరిగింది. అనంతరం స్థానిక పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను గుర్తించి మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ మరియు కాజీపేట్ ఎ సి పి ఆధ్వర్యంలో మామిడి చెట్టును నాటడం జరిగింది. అనంతరం స్టేషన్లో ఉన్న అన్ని గదులను పరిసరాలను శుభ్రంగా ఉన్నాయా లేదా అని ప్రత్యక్షంగా చూసి స్టేషన్ కి సంబంధించిన గత మూడు సంవత్సరాల నేరాలకు సంబంధించి న వివరాలు తీసుకుని వాటిని తగ్గించడం కోసం తీసుకున్న చర్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, నివారణ కోసం తీసుకున్న చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీటింగ్ అనంతరం మడికొండ పోలీస్ సిబ్బంది అందరితో మాట్లాడి సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతధికారుల దృష్టికి తీసుకుని రావాలని సమాజంలో పోలీస్ యొక్క ఇమేజ్ పెరగడం లో గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే సిబ్బంది పాత్ర ముఖ్యమైనదని నిత్యం శాంతి భద్రతలను కాపాడుకుంటు ప్రజలకు అందుబాటులో ఉండాలని చిన్న సమస్య అయినా దానికి వెంటనే ప్రతి స్పందించి సమస్యలను పరిష్కరించాలని నేర నియంత్రణ చేయాలనీ రౌడీ షీటర్స్ మరియు సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తుల మీద నిరంతరం నిఘా ఉంచాలని వారి జీవన విధానం ఎలా ఉంది నేరాలకు మళ్ళీ పాల్పడుతున్నారా లేదా అని గుర్తించాలని మహిళలు, పిల్లలు, వృద్ధులు స్టేషన్ కు వచ్చినప్పుడు వారి సమస్యలకు అత్యంత ముఖ్యమైనవని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల కుటుంబ విషయాల లో శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్థానిక కాజీపేట్ ఎ సి పి పి. ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పి. కిషన్ ఎస్సై లు రాజబాబు, రాజ్ కుమార్, రామ్ మోహన్ మరియు మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలిసారిగా ఖమ్మంలో మెజీషియన్ సికందర్ మ్యాజిక్ షో

**నూతన సంవత్సరం నూతన అనుభూతి**

**15వేలకు పైగా ప్రదర్శనలు**

**హాస్యం మాయజాలం మేళవించిన వైవిధ్యం**

**విలేకరుల సమావేశంలో మెజీషియన్ జాదూగర్ సికందర్**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తొలిసారిగా తన 'మ్యాజిక్ షో'తో ఖమ్మం ప్రజలను అలరించడానికి వచ్చానని మెజీషియన్ సికందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిసారిగా జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జనవరి 1 నుండి 18వరకు స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో తన మ్యాజిక్ షో నిర్వహించబడుతుందని ఆయన ప్రకటించారు. రోజుకు రెండు షోలతో, ఆదివారం, సెలవు దినాలలో మూడు షోలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం మూడు గంటలు సాయంత్రం 6 గంటలకు మ్యాజిక్ ప్రదర్శనలు జరుగుతాయన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు, తిరిగి యధావిధిగా మూడు గంటలకు, సాయంత్రం 6 గంటలకు మ్యాజిక్ షో లు ఉంటాయని వివరించారు. తొలిసారిగా దక్షిణ భారతదేశంలో సికింద్రాబాద్ లో మ్యాజిక్ షో నిర్వహించి, అనంతరం వరంగల్ లో తదనంతరం ఖమ్మంలో తన మ్యాజిక్ ప్రదర్శనకు అరంగ్రేటం చేస్తున్నానని తెలిపారు. గతంలో ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో, వివిధ వేదికలపై తన మాయజాల ప్రదర్శనలు లక్షలాది మందిని మంత్రముగ్ధులను చేసినట్లు ప్రకటించారు. తొలిసారి పవిత్ర వారణాసిలో ప్రదర్శన ప్రారంభం అయిందని, ఇప్పటివరకు సుమారు 15000కు పైగా మ్యాజిక్ షో ప్రదర్శనలు తలపెట్టానని పేర్కొన్నారు. సుమారు 50 మంది సిబ్బందితో అత్యంత వైభవంతో హాస్యం మేళవించి అద్భుతంగా సాగే షోలో అనుక్షణం ఉత్కంఠ భరిత వైవిధ్యపూరిత అంశాలు మిమ్మల్ని మంత్రముగ్ధులు గావిస్తాయన్నారు. తన షోలో ముఖ్యంగా డైనో సార్, బెర్ముడా ట్రయాంగిల్ హైలెట్ గా ఉంటాయన్నారు. ఉత్తమ కళాభిరుచి కలిగిన ఖమ్మం ప్రజలు తన మ్యాజిక్ షో ను ఆస్వాదించాలని, అలాగే తనను ఆదరించాలని మెజీషియన్ సికందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మ్యాజిక్ షో ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం, లోకల్ మెజీషి యన్లు కె.వి. చారి, హిందూ జైన్, మ్యాజిక్ పిఆర్ఓ యండి. షఫీయు జమ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలి

**సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి**

**జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**కల్లూరు, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యూరియా పాత పద్ధతులలోనే రైతులకు అందించాలని, సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణము లో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం చలమాల విఠల్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో నమోదు చేసుకున్న రైతులకు అవసరమైన యూరియా విడతలవారీగా అందజేస్తుందని చెబుతున్నారు. దీనివలన పంట పైన పంట దిగుబడి పైన తీవ్రత ప్రభావం చూపుతుందని అలాగే చదువురాని రైతులు స్మార్ట్ఫోన్ లేని రైతులు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉందని యూరియా సరఫరా లో పాత పద్ధతిలో సొసైటీలో డీలర్ల వద్ద రైతులు నేరుగా కొనుగోలు చేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు అవసరమైన రుణ సదుపాయం, విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు విస్తృత సేవలు అందించే సొసైటీలు డిసిసిబి ల సభ్యులకు ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణ అర్జున్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, కొలిక పోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

# అందరితో చర్చిస్తాం -సిఎం సిపిఆర్వో మల్సూర్

**● జర్నలిస్టుల జాతరకు తప్పకుండా**

**సహకరిస్తాం జర్నలిస్టు సంఘాల జేపసీకి హామీ**



**హైదరాబాద్ డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని అన్ని జర్నలిస్టుల సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతనే అక్రెడిటేషన్, తదితర వ్యవహారాలపై ముందుకు వెళ్ళాలని భావిస్తునట్లు ముఖ్యమంత్రి ఛీఫ్ పిఆర్వో మల్సూర్ అన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) సభ్యులతో ముఖ్యమంత్రి ఛీఫ్ పిఆర్వో మల్సూర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సంఘాల జేఏసీ మార్చిలో తలపెట్టిన జర్నలిస్టుల జాతర కు తప్పకుండా సహకరిస్తాని అన్నారు. తమకు అనేక కోణాలలో వివిధ సమస్యలు దృష్టికి వచ్చాయని, ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నేతలు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, బిఎల్ఎన్ చారి, కో-కన్వీనర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, రాగుల శ్రవణ్, కో-ఆర్డినేటర్లు మల్లిఖార్జున్, షేక్ అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుందర్ కల్లూరి



**హైదరాబాద్ డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ముందుంటానని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సుందర్ కల్లూరి అల్టిమేటం జారీ చేశారు. ఈనేపథ్యంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత పిఆర్వోగా రెండు ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం ఉన్నటువంటి సుందర్ కల్లూరిని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుందర్ కల్లూరి మాట్లాడుతూజర్నలిస్టుల సంక్షేమానికై ఆవిర్భవించినటువంటి తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘనికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించినటువంటి అధ్యక్షులు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ముందుంటానని అలాగే జర్నలిస్టుల సంక్షేమానికై అహర్నిశలు కష్టపడతానని, తనకు అప్పగించినటువంటి బాధ్యతకు న్యాయం చేస్తానని తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్: ఊడుగల వెంకన్న



**మహబూబాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ఊడుగల వెంకన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, రాబోయే సంవత్సరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఐక్యతతో కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- **న్యాయవాది సారంగపాణి,డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్!**
- **చుంచు వెంకటేష్ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత!**
- **మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి!**



**హన్మకొండ, డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన చుంచు వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బుధవారం న్యాయవాది, సామాజిక కార్యకర్త బచ్చలకూర సారంగపాణి, దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. నిరుపేద దళితుడైన చుంచు వెంకటేష్ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంతో పాటు, ఇతర సంక్షేమ పథకాలు అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ నాయకులు బచ్చలకూర గణేష్, చుంచు రాజు, బచ్చలకూర రజిత, గుమ్మడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ...





**తిమ్మాపూర్,డిసెంబర్31(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని దుర్గమ్మ గుడి నిర్మాణ పనులకు జరిగిన భూమిపూజ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య-శ్రీనివాసరావు, వార్డు మెంబర్ ఎస్.కొండల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు కొత్త తిరుపతిరెడ్డి, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 31(పిసిడబ్ల్యు న్యూస్):** 2025 లో వచ్చాం 2026 జనవరిలో అడుగు పెట్టాం. గుర్తుర్ గ్రామ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ఆయురారోగ్యాలతో 2026 మీ జీవితాలలో వెలుగు నింపాలని కోరుకుంటున్నాం. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, గుర్తురు గ్రామ సర్పంచ్ విసంపల్లి కవితా బాలకృష్ణ.

# సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్‌లైన్‌లో శిక్షణ

## - నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 31(పిసిడబ్ల్యు న్యూస్):-** సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులతో పాటు 150 కి పైగా సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందని అన్నారు.దరఖాస్తుదారులు ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సు లతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు.కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది. తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు ఉచితంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది. సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.

# స్వయంభూ వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్





**గంగాధర డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలోని కిష్టంపల్లి గ్రామంలో ని స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఈరోజు దర్శించుకున్నారు.వారికి పూజారులు, కార్యకర్తలు స్వాగతం పలకడం జరిగింది. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,వెంకట్రావుపల్లి ఉప సర్పంచ్ బద్ధం లక్ష్మారెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు మడికంటి శేఖర్,దైవల తిరుపతి గౌడ్,బద్ధం జైపాల్ రెడ్డి,తోట రజనికర్,జిల్లెల రవి,జిల్లాల అజయ్,అదిగొప్పుల సంజీవ్,తోట సంతోష్,జంగపెల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ లాండ్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

● ముఖ్య అతిధిగా హాజరైన ఎంఐఎం నేతలు






**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ఆమీర్ నగర్ ప్రాంతంలో గల గ్రీన్ లాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ షర్ఫొద్దిన్ హాజరయ్యారు. కె. కె హైస్కూల్ డైరెక్టర్ మాజీద్ ఉస్మానీ, పాఠశాల కరస్పాండెంట్ మరియు కార్యక్రమానికి హాజరైన పెద్దలకు స్వాగతం పలికారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు, తల్లిదండ్రులు దాదాపు వెయ్యి మంది దాకా పాల్గొని వివిధ వంటకాలను ప్రదర్శించి రుచులను చూశారు. ఇట్టి ఫెస్టివల్ లో అందరు పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: చెస్ క్రీడాకారుడు సుబ్రహ్మణ్యం

## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్





**ఉప్పల్ డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ చైతన్య విద్యా సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం శ్రీ చైతన్య నారాయణగూడ జోన్ ఆధ్వర్యంలో నాచారం లో జోనల్ స్పోర్ట్స్ మీట్-2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు చెస్ క్రీడాకారుడు జే.సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ఆటల్లో ముందుండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని, విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దు అని చెస్ ఆడడం వల్ల చురుగ్గా ఉంటామని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు.ఈ పోటీలలో బర్కత్ పుర, హబ్సిగూడ, మేడిపల్లి, నల్లకుంట, నాచారం, తార్నాక హిమాయత్ నగర్ శాఖల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు నారాయణగూడ జోన్ ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ, ఆర్. ఐ. వెంకట్, అఖిల భారత శారీరక విద్యా విభాగం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ లు హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణగూడ జోనల్ కోఆర్డినేటర్స్, ప్రధానోపాధ్యాయులు, జోనల్ పిఈటిలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు తడులకు మూడు నెలలు నీరు

● రోజు 5000 క్యూసెక్కులు...

## నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**తిమ్మాపూర్,డిసెంబర్31(పీసీడబ్ల్యూ న్యూస్):** దిగువ మానేరు డ్యామ్ నుండి కాకతీయ కాలవకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీరు విడుదల చేశారు. బుధవారం ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆయన స్విచ్ఛాన్ చేసి నీటి కాలువలోకి విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ మానేరు డ్యామ్ కింద గల సాగులో ఉన్న ఆయకట్టు రబీ(యాసంగి) పంటలకు సాగునీరందించాలనే ఉద్దేశంతోనే కాకతీయ కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 3,04,875 ఎకరాల్లో ఐడీ పంటలు,3,85,820 ఎకరాల్లో తడి పంటలు వెరసి 6,90,695 ఎకరాల ఆయకట్టుకు 45.175 టీఎంసీల నీటి అవసరమని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. అందులో భాగంగానే ఇవాల్టి నుంచి మార్చి మాసాంతం వరకు ప్రతి రోజు 5000క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తామన్నారు.ఎల్ఎండీ నుంచి విడుదల చేస్తున్న నీరు మూడు జోన్లలో పరిధిలోని ఆయకట్టుకు సాగునీరందుతుందన్నారు.1వ జోన్ పరిధిలో కరీనగర్ నుంచి మానకొండూర్, హుజూరాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, వర్ధన్నపేట మండల్లోని 3,51,541 ఎకరాలకు, 2వ జోన్ పరిధిలో వర్ధన్నపేట నుంచి పాలకుర్తి, డోర్నకల్, పాలేరు, మధిర, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ మండలాల్లో 3,39,154 ఎకరాలకు నీరందుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమానంగా నీటి పంపిణీ కోసం ఆన్, ఆఫ్ విధానం ద్వారా ఆరు తడులకు 90 రోజులపాటు నీరందిస్తామని ఆయన చెప్పారు. కాకతీయ కాలువ ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ పర్యవేక్షక ఇంజినీర్ పి.రమేశ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఈ.సదయ్య, సంజన, కిరణ్ కుమార్, డీఈ డి.శ్రీనివాస్, ఏఈలు వంశీధర్, వెంకటేశ్, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సమద్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి, వాల అంజుత్ రావు, ఎల్లారెడ్డి, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చల్లా హరి శంకర్..




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజున కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో చవరియా కరణ్ సింగ్ చేసిన సేవలను ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సంవత్సరానికి ఇది ఆశ, సంకల్పాలు, కొత్త ప్రారంభాలకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వంతో కూడిన 2026 సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలని ఆకాంక్షించారు.

# జిల్లా ఖజానా కార్యాలయం, కరీంనగర్‌లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల యూనియన్ సభ్యత్వ ఉద్యమం..



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఖజానా కార్యాలయం, కరీంనగర్‌లో TSCPSEU జిల్లా అధ్యక్షులు షేక్ నిసార్ అహ్మద్ అధ్యక్షతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీస్) ఉద్యోగుల యూనియన్ సభ్యత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యు.నాగరాజు డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఖజానా కార్యాలయం కరీంనగర్, సీపీస్ యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించి, ఖజానా కార్యాలయ సిబ్బంది అందరినీ సిపిస్ యూనియన్ సభ్యులుగా చేరేందుకు ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, సిపిఎస్ ఉద్యోగుల న్యాయ సమ్మతమైన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) పునరుద్ధరణ కోసం రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ దృఢమైన నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టంచేశారు.ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల తరపున డిప్యూటీ డైరెక్టర్ యు. నాగరాజుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సిపిఎస్ ఉద్యోగుల సమస్యల పట్ల వారు చూపుతున్న సానుకూల దృక్పథం, సభ్యత్వాన్ని స్వీకరించి ఉద్యమానికి నైతిక బలాన్ని చేకూర్చిన తీరు ప్రశంసనీయమని నాయకులు పేర్కొన్నారు. వారి ప్రోత్సాహం సిపిఎస్ ఉద్యోగుల్లో మరింత ఆత్మవిశ్వాసం మరియు ఐక్యతను పెంపొందించిందని అభిప్రాయపడ్డారు.ఈ సభ్యత్వ ఉద్యమం సిపిఎస్ ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందించి, వారి హక్కుల సాధనకు బలమైన వేదికగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం

- మున్సిపాలిటీల్లోనూ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు
- ఆశావహుల జాబితాను రడీ చేయండిటిక్కెట్లు ఇప్పిస్తామని ఎవరు చెప్పినా నమ్మొద్దు
- సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లుటిక్కెట్లు రానివారికి పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తాం
- ఆవేశంతో రాంగ్ స్టెప్ వేస్తే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది
- ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకునే నేతలను ఉపేక్షించబోం
- వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేస్తాం
- మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే...
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లేని బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే
- కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలకు బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- ఇదే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండిమున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...



**కరీంనగర్,డిసెంబర్31(పిసిడబ్ల్యూ న్యూస్):**రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్థం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులను కోరారు. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. తనకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బ్లాక్ మెయిల్ కు బెదిరింపులకు బండి సంజయ్ లొంగే రకం కాదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో 'మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం' నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి...ఎన్నికల్లో టిక్కెట్లు ఇప్పిస్తానని ఎవరైనా హామీ ఇచ్చినా నమ్మొద్దు. సర్వే ఆధారంగా గెలిచే అవకాశమున్న వాళ్లకు మాత్రమే టిక్కెట్లు వస్తాయి. పార్టీ నాయకత్వం మాత్రమే టిక్కెట్లు ఇస్తుంది. ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దు. కరీంనగర్ తోపాటు అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉంది. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం. ఇతర మున్సిపాలిటీల పీఠాలను సైతం బీజేపీ గెలుచుకునేలా చేస్తాం. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. బీజేపీ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు మాత్రం ప్రజల ఆకాంక్షలకు



అనుగుణంగా పనిచేయాలి. టిక్కెట్లు రానివారికి పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తాం. ఆవేశంతో రాంగ్ స్టెప్ వేస్తే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకునే నేతలను ఉపేక్షించబోం. వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేస్తాం.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో పదేళ్లలో బీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు. కేంద్ర నిధులతోనే ఆయా మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లేని బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలన్నింటినీ బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిద్దాం. ఇదే విషయాన్ని మీరు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి. ఇంటింటికీ వెళ్లి బీజేపీకి ఓటేసేలా ప్రచారం చేయండి. మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని, వెంటనే ఓటర్ల ముసాయిదా జాబితాను డివిజన్లు, వార్డుల వారీగా సేకరించి ఇంటింటికీ వెళ్లి పరిశీలించండి. బోగస్ ఓట్లు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయండి.

---

# ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి...

**• యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజస్వి ప్రకాశ్**

**తిమ్మాపూర్,డిసెంబర్31(పిసిడబ్ల్యూ న్యూస్):**రానున్న మున్సిపల్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ విభాగం కరీంనగర్ జిల్లా ఇంచార్జీ పెద్దేల్లి తేజస్వి ప్రకాశ్ పిలుపునిచ్చారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ సమావేశ మందిరంలో జరిగిన యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తేజస్వి ప్రకాశ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతోపాటు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాల్సిందేనని, కష్టానికి తగిన గుర్తింపు, ప్రతిఫలం తప్పకుండా లభిస్తుందన్నారు. తన రాజకీయ ప్రస్థానమే ఇందుకు ఉదాహరణ అని చెప్పుకున్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా విత్ ఐవైసీ యాప్‌లో అప్లోడ్ చేయాలని, అది భవిష్యత్తులో అవకాశాలకు,




బాధ్యతలకు కీలకంగా మారుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు. యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నిబద్ధతతో పని చేసి పార్టీకి మంచిపేరు తేవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లలో 20 శాతం యువజన కాంగ్రెస్ నాయకులకు వచ్చేలా పార్టీ అధిష్ఠానం కృషి చేస్తున్నదని తేజస్వి ప్రకాశ్ చెప్పారు. యువతే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు అని, పార్టీ బలోపేతం, అభివృద్ధి , ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు అట్లా అనిల్, అసెంబ్లీ కమిటీ నాయకులు శానకొండ శరత్ , ముంజ స్వాతి, మహేష్ చంద్ర , సిద్ధార్థ , అరవింద్, వైశాలి, ఇసాముద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోంద్ర సురేష్, సందీప్, కర్రె మణికంఠ , ఆడేపు అజయ్ , రాపోలు నవీన్ పాల్గొన్నారు.

---

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**• తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు**



**హన్మకొండ,డిసెంబర్31(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త ఏడాదిడ కొత్త ఆశలుడ. కొత్త కోరికలుడ. కొత్త లక్ష్యాలుడ. కొత్త ఆశయాలు. కొత్త నిర్ణయాలు. కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షత ను అందించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల వారు అభివృద్ధిలో ఉండాలని తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు, శుభ ఫలితాలు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# “మా రాముడు అందరివాడు “ చిత్రాలతో ఆకట్టుకుంటా..!

## న్యూ ఇయర్‌లో యంగ్ అండ్ డైనమిక్ హీరో శ్రీరామ్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యంగ్ అండ్ డైనమిక్, “మా రాముడు అందరివాడు“ మూవీస్ లో నటిస్తూ బిజీగా ఈ ఏడాది టాలీవుడ్ లో బిజీగా గడిపారు యంగ్ హీరో శ్రీరామ్. ఆయన నటించిన ఈ రెండు చిత్రాలు కొత్త సంవత్సరం 2026లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. వచ్చే ఏడాది మరికొన్ని కొత్త మూవీస్ ను కూడా ఆయన అనౌన్స్ చేయబోతున్నారు. ఆ చిత్రాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్స్ ప్రస్తుతం స్పీడ్ గా జరుగుతున్నాయి. ఈ చిత్రాల విశేషాలు తెలియజేస్తూ న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధితో హీరో శ్రీరామ్ స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చారు.మీ నేపథ్యం గురించి చెప్పండి ?మాది నెల్లూరు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చాను. మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానిని. ఆయన సినిమాలు ఎక్కువగా చూస్తుండేవాడిని. చిరంజీవి గారి సినిమాలు చూసిన స్పూర్తితో చిత్ర పరిశ్రమలోకి రావాలనే కోరిక కలిగింది. అలా టాలీవుడ్ లోకి అడుగుపెట్టాను.ఇండస్ట్రీలో ఎవరైనా గాడ్ ఫాదర్ ఉన్నారా ?, బ్యాక్ గ్రౌండ్ ఉందా ?నాకు ఇండస్ట్రీలో ఏ గాడ్ ఫాదర్ లేరు. గతంలో నాకు ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదు. నా కష్టాన్ని, ప్రతిభను నమ్ముకుని టాలీవుడ్ కు వచ్చాను. శ్రీరామ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నేనే నిర్మాతగానూ వ్యవహరిస్తున్నాను. కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తే కొత్త వారమైనా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో సినిమాలు చేస్తున్నా.ఈ ఏడాది బిజీగా ఉన్నట్లున్నారు. 2025 మీకు ఎలా గడిచింది ?ఈ ఏడాది ఇండస్ట్రీలో చాలా బిజీగా ఉన్నాను. రెండు సినిమాలు కంప్లీట్ చేయడంతో పాటు కొత్త సినిమాల స్క్రిప్ట్ వర్క్స్ లో ఉన్నాము. ఆ సినిమాల వివరాలు త్వరలో వెల్లడిస్తా. 2025 లో మా రాముడు అందరివాడు, యంగ్ అండ్ డైనమిక్ మూవీస్ నటించాను. ఆ సినిమాల పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కంప్లీట్ అవుతున్నాయి. కొత్త ఏడాదిలో ఈ రెండు చిత్రాలను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం.యంగ్ అండ్ డైనమిక్, మా రాముడు అందరివాడు సినిమాలు ఎలా ఉండబోతున్నాయి?సకుటుంబంగా ప్రేక్షకులంతా చూసే సినిమాలు చేయాలనేది నా ఉద్దేశం. మన గ్రామీణ నేపథ్యంతో మంచి ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ కథాంశాలతో మన నేటివిటీ ఉండేలా యంగ్ అండ్ డైనమిక్, మా రాముడు అందరివాడు చిత్రాలు చేశాం. ఈ రెండు చిత్రాలు ఆకట్టుకుంటాయి. మీ సినిమాల్లో మ్యూజిక్ కు ఎలాంటి ఇంపార్టెన్స్ ఉంటుంది ?మ్యూజిక్ మా సినిమాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మా రాముడు అందరివాడు సినిమాలో గీతా మాధురి, నల్లగొండ గద్దర్ అన్న..ఇలా పేరున్న సింగర్స్ పాటలు పాడారు. మా మూవీ లిరికల్ సాంగ్స్ కు 7 లక్షలకు పైగా వ్యూస్ రావడం హ్యాపీగా ఉంది.మల్టీస్టారర్ మూవీస్ చేస్తారా ?నాకు సోలో హీరోగానే కాకుండా మరో హీరోతో కలిసి నటించడం కూడా ఇష్టమే. అలాంటి మంచి ప్రాజెక్ట్స్ వస్తే తప్పకుండా మరో హీరోతో కలిసి నటిస్తా. పెద్ద హీరోలతో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హీరోగానే నటిస్తారా లేక ఏదైనా మంచి విలన్ రోల్ వస్తే నటిస్తారా ?హీరోగానే కంటిన్యూ కావాలని లేదు. అవకాశం వస్తే పవర్ ఫుల్ విలన్ క్యారెక్టర్లలో కూడా నటించాలని ఉంది. ఏ క్యారెక్టర్ చేసినా నటుడిగా ప్రేక్షకుల్లో మంచి పేరు తెచ్చుకోవాలి అంతే.సంక్రాంతికి ఎక్కువగా సినిమాలు చూస్తుంటారా ?అవును, నేను చిరంజీవి గారి అభిమానిని. ఆయన సినిమాలు బాలకృష్ణ గారి సినిమాలు సంక్రాంతికి పోటా పోటీగా రిలీజ్ అయ్యేవి. థియేటర్స్ లో మూవీస్ ను బాగా ఎంజాయ్ చేసేవాళ్లం. ఈ సంక్రాంతికి కూడా ప్రభాస్ గారి రాజా సాబ్ రిలీజ్ అవుతోంది. ఆ తర్వాత చిరంజీవి గారి మన శంకరవరప్రసాద్ రిలీజ్ కు వస్తోంది. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి కూడా రిలీజ్ అవుతోంది. ఈ సినిమాలన్నింటికీ రిలీజ్ డేట్స్ గ్యాప్ ఉంది కాబట్టి అన్ని సినిమాలనూ ప్రేక్షకులు ఆదరిస్తారు.ఈ మధ్య నటుడు శివాజీ మహిళల వస్త్రధారణ మీద కామెంట్స్ చేశాడు, ఈ వివాదంపై మీ అభిప్రాయం ఏంటి.?నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ మహిళలకు ఉంది. వాళ్లు ఎలా ఉండాలో చెప్పే హక్కు మనకు లేదు. ఇటీవల మంచి మూవీస్ తో పేరు తెచ్చుకుంటున్న శివాజీ గారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. మన పని మనం చూసుకుంటే ఏ గొడవా ఉండదు. కుటుంబ సభ్యులే మన మాట వినని రోజులు ఇవి. అలాంటివి మరొకరికి మనం చెప్పడం ఎందుకు..చివరగా ప్రేక్షకులకు ఏం చెప్పాలనకుంటున్నారు.కంటెంట్ బాగుంటే ఎవరి సినిమా అయినా ఆదిరించే గొప్ప మనసున్న తెలుగు ప్రేక్షకులకు న్యూ ఇయర్, సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ ఏడాది మీకు మరింత బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. మీ శ్రీరామ్.




# నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలియజేయునది ఏమనగా 01-01-2026 రోజున ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి లోని వారి స్వగృహంలో అందుబాటులో ఉంటారు.కావున నియోజక వర్గ లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు , కార్య కర్తలు,నూతన సంవత్సరం శుభాకాంక్షలు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





**కల్లూరు, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :**గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ద చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష్ణపురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్ చౌదరి, ఎంపీడీవో డి చంద్రశేఖర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నారాయణపురం సర్పంచ్ గోల్లమందల వెంకటేశ్వర్లు, కొర్లగూడెం గ్రామ సర్పంచ్ మోదుగు నాగజ్యోతి, మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య ప్రాంతాల్లో టికెట్ నిర్వహిస్తున్న పోలీసులు



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 31(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ముఖ్య ప్రాంతాలలో టికెట్ నిర్వహిస్తున్న పోలీసులు. డిసెంబర్ 31 నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం డిఎస్పి పర్యవేక్షణలో తొర్రూర్ పట్టణంలోని ముఖ్య ప్రాంతాలలో బస్టాండు కూరగాయల మార్కెట్ అన్నారం రోడ్డు మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో పికెట్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనకి నిర్వహించడం జరుగుతుందని సీఐ గణేష్ తోపాటు సెకండ్ ఎస్సై శివ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆయిల్ పాం సాగు విస్తరణ పై పలు సూచనలు

- **అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్**





**హన్మకొండ,డిసెంబర్ 31(పిసిడబ్ల్యు న్యూస్):** బుధవారం తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తన ఛాంబర్ నుంచి ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో ఆయిల్ పాం సాగు విస్తరణ పై పలు సూచనలు చేశారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాలలో గ్రామాల రైతులతో అవగాహనా సధస్సు లు ఏర్పాటు చేసి నూతన రైతులను గుర్తించి ఏరియా పెంచాలన్నారు. విధిగా ఫీల్డ్ ఆఫీసర్స్ తమ పరిధి లోని గ్రామాలలో సర్పంచ్ నూతన ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలి. మార్చి వరకు టార్గెట్ రీచ్ కావాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు.

# వన సంరక్షణ సమితితో అటవీ సంరక్షణ







**వన సంరక్షణ సమితి బృందాల ఆర్థిక అభివృద్ధికి చర్యలు**

**వన సంరక్షణ సమితి సమావేశ మందిరం ప్రారంభం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**






**కల్లూరు, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :**వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నా మన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అంతకు ముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యుస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డిఓ మంజుల, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్ చౌదరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి







**విద్యార్థుల సంఖ్య నమోదుపై అసంతృప్తి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరగాలి**

**పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**కల్లూరు, డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్) :**విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల కలియతిరిగి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు తగ్గుదల వచ్చిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థుల నమోదు, పాఠశాల అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లను పాఠశాలను సందర్శిస్తూ, పాఠశాల అభివృద్ధి కి చర్యలు చెప్పట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రహారీ గోడ, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, రెండు నెలల్లో తిరిగి పాఠశాల సందర్శిస్తానని, అన్ని పనులు పూర్తి అవ్వాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల విద్యాధికారిణి నివేదిత, తహసీల్దార్ సాంబ శివుడు, ఎంపీడీవో డి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నారు.

# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

**ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు**

**బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**












**కల్లూరు, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధి పేరువంచ గ్రామం నుండి కుప్పెనగుంట్ల గ్రామం వరకు 7 కోట్ల రూపాయల తో నూతనంగా నిర్మించబోతున్న బీటీ రోడ్డుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందని,200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తుందని , గత పది సంవత్సరముల నుండి నివసించడానికి గృహాలు లేక ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కేసర మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జోన బోయిన గోపాలరావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కొండపల్లి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 మళ్లీ వస్తుంది.. కానీ ప్రాణం తిరిగి రాదు

**● కొత్తగూడ ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్ హెచ్చరిక**




**నర్సంపేట డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** కాలచక్రం పరుగులు పెడుతోంది 2025 సంవత్సరం మరికొద్ది గంటల్లో మనకు వీడ్కోలు చెప్పి వెళ్లిపోతోంది.రేపటి సూర్యోదయంతో 2026 అనే నూతన సంవత్సరం అడుగుపెడుతోంది.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రజలకు ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్ కీలక హెచ్చరిక జారీ చేశారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుందని,కొత్త సంవత్సరం కూడా మళ్లీ వస్తుందని, కానీ మద్యం మత్తులో వాహనాలు నడిపి కోల్పోయిన ప్రాణాలు మాత్రం తిరిగి రావని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాత్రి ఆలస్యమైనా తలుపు వైపు చూస్తూ ఎదురుచూసే అమ్మడనా కొడుకు సురక్షితంగా వస్తాడా?" అని గుండెల్లోనే అడుగుకునే నాన్నడనాన్నా" అని పిలిచే చిన్నారిడవాళ్ల కళ్లల్లో కనిపించే ఆశనుఒక్క క్షణం మత్తుతో మీ చేతుల్లోనే ఆర్పకండని సీఐ విజ్ఞప్తి చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపొద్దు అని ఇది చట్టం కోసం కాదుడశిక్ష భయంతో చెప్పే మాట కాదుడమీ అమ్మ గుండె కోస0 మీ పిల్లల భవిష్యత్తు కోసం అని భావోద్వేగంగా తెలిపారు.డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లోడ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించనున్నట్లు,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని,శాంతి భద్రతలకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుందిడకానీ మీరు సురక్షితంగా ఇంటికి చేరితేనే అది నిజమైన నూతన సంవత్సరమని తెలుపుతూ... ముందస్తుగా కొత్తగూడ ఎస్ఐ ఇ. రాజ్ కుమార్ కొత్తగూడ మండలం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల్ జోన్ కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు

**సుప్రీంకోర్టు ఆర్డర్‌లో కూడా కూల్చివేతలు చేయవద్దని లేదు**

**అవినీతి అక్రమాలను ఏ కోర్టు సహించదు, కానీ అధికారులు మాత్రం మరో రూటు**

**అధికారుల అవినీతితో ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం**

**కాప్రా సర్కిల్ పరిధిలో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు**


**ఏసీపీ కృష్ణమోహన్ లంచాల దాహానికి సర్కిల్లో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు**

**కూల్చివేతలు లేకపోవడంతో విచ్చలవిడిగా నిర్మాణాలు**

**న్యాక్ ఇంజనీర్ల పర్యవేక్షణ లోపంతో కొనసాగుతున్న ఉల్లంఘనలు**

**కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలలో చైన్‌మెన్‌ల హవా**












**కాప్రా డిసెంబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా ఉన్నతాధికారి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో చైన్ మెన్ ల చేతివాటంతో బిల్డర్లు, అక్రమ షెడ్ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారని ఆల్ ఇండియా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల సాయిలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చర్లపల్లి, కాప్రా డివిజన్లలో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నప్పటికీ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారని చైన్ మెన్ శ్రీధర్ కు ఒక చేతి లేకపోవడంతో ఎలా పనులు ఫీల్డ్లో చేస్తారని అసలు ఆయనని ఏ ప్రతిపాదికన చైన్ మెన్ ఉద్యోగం ఇచ్చారని ఇదంతా గమనిస్తే డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ అంతర్గతంగా అమ్ముడుపోయారా.? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చైన్ మెన్ శ్రీధర్ అసిస్టెంట్ అని కానీ ఆయన కూడా జీతం ఇచ్చి ఇంకో అసిస్టెంట్ ని పెట్టుకొని ఫీల్డ్ పై తిరగడం చూస్తుంటే అధికారులకు అసలు ఎవరిని ఏ పోస్టులో ఉంచాలో కూడా అవగాహన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే చైన్ మెన్ శ్రీధర్ ను ఆఫీసులో విధులు నిర్వహించకుండా ట్రాన్స్ఫర్ చేయాలని కోరారు. ఏసీపి కృష్ణమోహన్ భారీగా లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్లను ప్రోత్సహించి కూల్చివేతలు చేపట్టకపోవడం వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత ధైర్యంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు తెలిపారని ఆయన అన్నారు. కాప్రా పరిధి చూసే రమేష్ చైన్ మెన్ అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి లోలోపల సెటిల్మెంట్ చేసుకొని అధికారులకు వాటాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప సీజింగ్ చేసే చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీని వెనుక పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిగాయా అన్న అనుమానం వస్తుందని ఆయన అన్నారు.ప్రస్తుతం జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన పనిలో అధికారులు నిమగ్నమై ఉండటాన్ని అదనుగా చేసుకొని అక్రమ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, పర్యవేక్షణ పూర్తిగా లేకపోవడంతో చైన్ మెన్ లు క్రింది స్థాయి సిబ్బంది అందినకాడికి వసూళ్ల దండుకుంటూ వసూళ్ల రాయుళ్లుగా మారినా చైన్ మెన్ లు పరిమితమవుతున్నారని ఆయన తెలిపారు. నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలి లేదా సీజ్ చేయాల్సిన సమయంలో కూడా చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ డిసి,ఎసిపిలు, కింది స్థాయి ఉద్యోగులు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆయన అన్నారు. సీజ్ చేసిన భవనాలపై ఉన్న రిబ్బన్లు, ఫ్లెక్సీలు తొలగించి మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తునరాని, దీనిపై ఉన్నతాధికారులు పునరాలోచన చేయాలని స్థానికులు కోరుతున్నారని ఆయన అన్నారు. కేవలం సీజింగ్ చర్యలకే పరిమితం కాకుండా కూల్చివేతలు చేపట్టినప్పుడే అక్రమ నిర్మాణాలకు చెక్ పడుతుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ నష్టాన్ని నివారించాలని ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాల పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపిన అధికారులకు కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనబడతలేవని అలాంటి అధికారుల పై శాఖ పరమైన విజిలెన్స్ విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులపై కేసులు పెట్టాలని తెలిపిన వారిపై కేసులు నమోదు చేయకుండా రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణదారులకు అండగా నిలబెడుతున్నారని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా బొట్ల సాయిలు డిమాండ్ చేశారు.



# లంబాడి హక్కుల సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

**● లంబాడా హక్కుల పోరాట సమితి -తేజావత్ వాసు నాయక్**



**నర్సంపేట డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు ఘన సన్మాన సభ 9 తారీకు న నర్సంపేట నియోజకవర్గం లోని నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్లకు ఉప సర్పంచ్ లకు లంబాడి హక్కులపోరాట సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం సభ నిర్వహించబోతున్నాం తేజావత్ వాసు నాయక్ లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా జగన్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి అనేక ప్రభుత్వాలతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రంలో 3700 గ్రామ పంచాయతీలను సాధించుకున్నాం తెలంగాణ రాష్ట్రంలోనీ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నర్సంపేట లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబోతున్నాం ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని ఉద్యమకారులు ఉపాధ్యాయులు మేధావులు డాక్టర్లు ఇంజనీర్లు అనేక రంగాలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు కార్మికులకు కర్షకులకు ఇదే ఆహ్వానంగా తెలియజేస్తూ సర్పంచ్ ల సన్మాన సభకు నియోజకవర్గంలోని లంబాడి గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆశిస్తూ మీ శ్రేయోభిలాషి మీ అందర్నీ అభిమానించే ఉద్యమ కారుడు తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే నియోజకవర్గం ప్రజల అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి పరిస్థితుల్లో స్వచ్ఛమైన త్రాగునీరు అత్యవసరం

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, యువనేత తుమ్మల యుగంధర్**

**'బ్లూ మీన్ మినరల్ వాటర్ ప్లాంట్'ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేటి పరిస్థితుల్లో స్వచ్ఛమైన త్రాగునీరు అత్యవసరమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, యువనేత తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం నగర పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన 'బ్లూ మీన్ మినరల్ వాటర్ ప్లాంట్' ను బుధవారం డాక్టర్ తుమ్మల యుగంధర్ శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో స్వచ్ఛమైన త్రాగునీరు అత్యవసర అవసరమని, ఈ ప్లాంట్ ద్వారా ఖమ్మం ప్రాంత ప్రజలకు నాణ్యమైన మినరల్ వాటర్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. స్థానికంగా పరిశ్రమ స్థాపన వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడుతుందని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మాట్లాడుతూ, ఖమ్మం నియోజకవర్గంలో ఇలాంటి ఆధునిక పరిశ్రమలు ఏర్పాటు కావడం ఆనందకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్లాంట్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# ఖమ్మంలో డ్రై ఫ్రూట్ హౌస్ ప్రారంభం

- నాణ్యమైన ఉత్పత్తులతో వినియోగదారులకు మెరుగైన సేవలు
- డ్రై ఫ్రూట్ హౌస్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలోని స్థానిక ఇందిరానగర్‌లో విఆర్కే సిల్వ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన డ్రై ఫ్రూట్ హౌస్‌ను బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, కాంగ్రెస్ ఖమ్మం సిటీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి లు కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు షాపును పరిశీలించి, అందుబాటులో ఉన్న డ్రై ఫ్రూట్స్ రకాలు, వాటి నాణ్యత, నిల్వ కాలం, ధరల వివరాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రై ఫ్రూట్స్ షాపు నిర్వాహకులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ ను షాలువతో ఘనంగా సన్మానించారు. షాపులో కాజూ, బాదం, కిస్మిస్, వాల్‌నట్స్, పిస్తా, డ్రై అంజీర్ వంటి వివిధ రకాల నాణ్యమైన డ్రై ఫ్రూట్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు వివరించారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే డ్రై ఫ్రూట్స్‌ను పరిశుభ్రతతో, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ డ్రై ఫ్రూట్ హౌస్ యాజమాన్యం బెంగళూరులో ఉండగా, ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 150 బ్రాంచ్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఖమ్మం ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. నూతన షాపుతో ఖమ్మం నగరంలో నాణ్యమైన డ్రై ఫ్రూట్స్ అందుబాటులోకి రావడం పట్ల వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నర్సంపేట దుర్గ వైన్స్ ... బీర్లో పురుగులు..

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**నర్సంపేట డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణం లోని రామరాజు థియేటర్ మొయిన్ రోడ్డు దుర్గ వైన్స్ లో మద్యం ప్రియులు వైన్స్ షాప్ కు వెళ్లి బీర్ తీసుకోని త్రాగే క్రమంలో బీర్ సిసలో పురుగులు కనబడటం తో బీర్ లో పురుగులు వచ్చియ్ అని చెప్పగా వైన్స్ షాప్ పట్టించుకోవడం కాకుండా యజమానులు ఇష్టం వచ్చింట్లు మాట్లాడి ఎవరికి చెప్తావు పో అంటూ మాట్లాడిన సంఘటన నర్సంపేట లో దుర్గ వైన్స్ షాప్ లో జరిగింది. అసలు వైన్స్ షాప్ లకు అన్ని సౌకర్యలు ఉన్నాయా లేకున్నా మరుగుదొడ్ల సౌకర్యం ఉందా, నల్ల ల, సౌకర్యం ఉందా, అని చూడకుండా నర్సంపేట కు సంబందించిన ఎక్సైజ్ అధికారులు పరిశీలించి పర్మిషన్ ఇచ్చారా, లేదా చూసి చూడనట్లు వదిలేస్తున్నారా. అని మద్యం ప్రియులు వాపోతున్నారు.వరంగల్ జిల్లా అధికారులు పట్టించుకొని వెంటనే అ షాప్ ని పరిశీలించి తగిన చర్యలు తికుకోవాలని కోరారు. లేకపోతె పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ మేడం కు పిర్యాదు చేస్తాం అని అన్నారు.

## డిసెంబర్ మాసంలో 2,37,235 మందికి రూ.104.23 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 235 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.104.23 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలో అల్లా బి, పెద్ద శబాసిం సాహెన్, తిరుపాలు లకు వృద్ధాప్య పెన్షన్, మహమ్మద్ రెహం, కైరున్ బి లకు వికలాంగుల పెన్షన్, కలాంకు అన్న అభయ హస్తం పెన్షన్, శ్రీనివాసులు కు కిడ్నీ వ్యాధి గ్రస్తుల పెన్షన్, వెంకటేష్ కు పూర్తి స్థాయి వైకల్యం పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1వ తేది నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా, అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు.కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు



**పులివెందుల డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి వద్ద కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి మధు గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రాన విశేష పూజలు,కార్తీక మాసం,365 రోజులలోను ప్రతి నిత్యము ప్రతి బుధవారం రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



- ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం
- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం అని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అన్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనములోని సమావేశ మందిరంలో , ఖమ్మం జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనేక అంశాలపైన సమీక్షించారు. ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎస్- ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ, రాబోవు ఫిబ్రవరి, మార్చి నెలలలో దేశవ్యాప్తంగా జరుపబోవు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పైన అందరు మండల విద్యాశాఖ అధికారులుతో సమీక్షించటం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి కాంప్లెక్స్ నుండి ఎంపిక చేయబడిన రిసోర్స్ పర్సన్తో త్వరలో మండల స్థాయిలో ఒక సమావేశం నిర్వహించి అందరూ ఉపాధ్యాయులను సమాయాత్త పరచాలని సూచించారు. అదేవిధంగా పిఎంశ్రీ పాఠశాలలలో అమలవుతున్న వివిధ ఇంటర్వెన్షన్స్ గురించి, పిఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల ఎక్స్పోజర్ విజిట్, ఇండస్ట్రియల్ విజిట్ల పైన సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, పిల్లల భద్రత - రక్షణ ప్రధానంగా చూసుకోవాలని, పిల్లలలో ఉత్సకత పెంచుతూ, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంచేవిధంగా ఈ పర్యటనలు ఉండాలని సూచించారు.అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారుల స్కూల్స్ మానిటరింగ్, ఫేషియల్ రికగ్నిజం సిస్టం వివిధ ఆవాస ప్రాంతాల నుండి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు రవాణా చార్జీలు చెల్లించుట గురించి, అపార్ కార్డుల జనరేషన్, స్కూళ్లలో విడుదలైన వివిధ రకాలైనటువంటి నిధుల వినియోగముపైన ఆరా తీశారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపులు నిర్వహించిన 46 పాఠశాలల గురించి మరియు వివిధ పాఠశాలల్లో నిర్మాణం అవుతున్న బాల బాలికల టాయిలెట్ల గురించి సమీక్షించారు. డిజిటల్ ఇనిషియేటివ్స్ గురించి ఆరా తీస్తూ ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా తదితర డిజిటల్ వనరులను మన ఉపాధ్యాయులు ఎలా వినియోగించుకుంటున్నారని సమీక్షించారు. దీనిలో భాగంగా ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్, డిజిటల్ లెర్నింగ్ తదితర అంశాల పైన వివిధ సెక్టోరియల్ అధికారులు సమీక్షించారు. దీనిలో భాగంగా ఇద్దరు రిసోర్స్ పర్సన్ల చేత ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పైన మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లా సెక్టోరియల్ అధికారుల బృందం ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్ కుమార్, ఏ ఎస్వో భాను ప్రకాష్, మల్లిఖార్జున్, 21 మండలాల మండల విద్యాశాఖ అధికారులు మరియు 28 పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెహనా, మధు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే జిల్లా కేంద్రం కోసం మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాజీనామా చేయాలి




- వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి డిసెంబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** బౌగోళికంగా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని, నిపుణుల కమిటీతో చర్చించిన తరువాత వారి నిర్ణయం ప్రకారం గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేసి, జిల్లాకు రాయచోటిని కేంద్రంగా నిర్ణయించారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న జిల్లాల పునర్విభజనలో బాగంగా జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లె తరలించడంతో బుధవారం రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి పిలుపు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలో అభివృద్ధి వైపు అడుగులు వేసిన రాయచోటిపై కేవలం కక్షతోనే సీఎం చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప నుంచి రాజంపేటలో కలిపే విషయంపై రైల్వేకోడూరును తిరుపతిలో కలపడానికి, రాజంపేటను కడప జిల్లాలో కలపడానికి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు కానీ, రాయచోటి ప్రజలపై కక్షసాధింపు చర్యలు చేపడుతూ కనీసం వారి అభిప్రాయాలు చెప్పుకోవడానికి ఒక రోజు కూడా గడువు ఇవ్వలేదన్నారు. ఇదే అంశంపై న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఉరిశిక్ష పడ్డ ఖైదీకి చివరి కోరిక అడుగుతారని కానీ రాయచోటి ప్రజలకు మాత్రం అలాంటి అవకాశం ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా రాయచోటికి వచ్చిన చంద్రబాబు ఇక్కడి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.**చిత్తశుద్ధి ఉంటే మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాజీనామా చేయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్** రాయచోటి ప్రాంత ప్రజలపై తనకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రాజీనామా చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఉద్దేశించి వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం కోసం రాజీనామా చేసి వస్తే వచ్చే ఎన్నికల్లో తనపై పోటీ కూడా చేయనని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం తాను ఇంతకన్నా ఏమి చేయగలనో చెప్పాలని ఆయన కోరారు. ఈ ప్రాంతం కోసం తాను ఇంతకన్నా ఏమి చేయగలనో చెప్పాలని ఆయన కోరారు. ఈ ప్రాంతం నుంచి ఎంపికై క్యాబినెట్లో ఉంటూ కళ్ల ముందే జిల్లా కేంద్రం తరలిపోతుంటే ఎందుకు అపలేకపోయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కేంద్రం సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంతో పాటు 95శాఖల జిల్లా కార్యాలయాల్లో పరిపాలన సజావుగా జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్లలేదని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. **రాజకీయ కక్షతోనే అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి అన్యాయం...** వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి రాజకీయ కక్షతోనే రాయచోటికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం గతంలో ఏర్పాటై సజావుగా పరిపాలన జరగుతున్న అన్నమయ్య జిల్లాను మూడు ముక్కలు చేశారన్నారు. రాయచోటి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపులేక చరిత్ర హీనుడయ్యాడని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నియోజకవర్గాలకు కేంద్రంగా చేస్తామని ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. వెన్నుపోటు పొడవడమే చంద్రబాబు నైజం అన్నారు. వైఎస్ జగన్ తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తున్న వ్యక్తి, రాయచోటికి మరో మెడికల్ కళాశాల ఇస్తామంటే ఎలా నమ్మాలో అర్థం కాని పరిస్థితి ప్రజల్లో నెలకొని ఉందన్నారు. ముఖ్యమంత్రే అబద్దాలు చెబుతూ కాలం గడుపుతుంటే ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రం తరలిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలతో, వ్యాపారులతో కలిసి జిల్లా కేంద్రం కోసం ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.